



చింతల్ డివిజన్‌లో కూన శ్రీశైలంగౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం చేస్తున్న అన్నామలై



రంగారెడ్డినగర్‌లో కూన శ్రీశైలంగౌడ్‌ను గెలిపించాలని కోరుతున్న అన్నామలై

బీజేపీకి ఓటేస్తే ధర్మాన్ని గెలిపించినట్లే..

● తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ● కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతుగా ప్రచారం ● అధికారంలోకి వస్తే 'కూన'కు కీలకపదవీ ఇస్తామంటూ వ్యాఖ్య

కుత్బుల్లాపూర్: బీజేపీని ఓటేస్తే ధర్మాన్ని గెలిపించినట్లేనని.. సనాతన హిందూ ధర్మాన్ని కాపాడాలన్నా... అభివృద్ధి పథంలో దేశాన్ని నడిపించాలన్నా అది బీజేపీతోనే సాధ్యమని తమిళనాడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై అన్నారు. కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతుగా బుధవారం రంగారెడ్డినగర్‌తో పాటు చింతల్ డివిజన్ తమిళబస్తీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళులతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు.



తమిళబస్తీలో ఏర్పాటు చేసిన సమావేశంలో తమిళులతో మాట్లాడుతున్న అన్నామలై

బీజేపీని గెలిస్తే బీసీయే సీఎం.. కానీ బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే..

అనంతరం రంగారెడ్డి నగర్ డివిజన్లోని గాం. దీనగర్, నందానగర్, మారుతీ నగర్, విజయ నగర్ కాలనీలో శ్రీశైలంతో కలిసి ప్రచారం చేపట్టారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తపించే వ్యక్తి శ్రీశైలంగౌడ్ అని అన్నారు. అందుకే ఆయనకు మద్దతుగా తమిళనాడు నుంచి వచ్చి ప్రచారం చేస్తున్నానని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుటుంబ పార్టీలనీ.. బీజేపీ మాత్రమే ప్రజలందరి పార్టీ అని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఇటీవల తెలంగాణాలో రూ.9వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ గెలిస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి అవుతారని... బీజేపీ గెలిస్తే బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి సీఎం అవుతారని అన్నారు. శ్రీశైలంగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ మల్లారెడ్డి, కూన శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డినగర్‌లో అన్నామలై, కూన శ్రీశైలంగౌడ్ రోడ్ షోకు భారీగా హాజరైన ప్రజలు

కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం...

◆ కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని విమర్శించారు. నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని కోరారు. తెలంగాణ అవినీతి పాలన కొనసాగుతోందన్నారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగా 25 మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. వారి ఆత్మహత్యలకు కారణం సీఎం తనయుడు కేటీఆర్‌కు ఉన్న డబ్బు ఆశే అని ఆరోపించారు. పేపర్ లీకేజీలతో నిరుద్యోగులను నట్టేటా ముంచారని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యూపీఎస్సీ తరహాలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే శ్రీశైలంగౌడ్‌కు ప్రభుత్వంలో కీలక పదవి అప్పగిస్తామన్నారు.

నందానగర్‌లో జరిగిన బీజేపీ ప్రచార సభకు హాజరైన భారీ జనం



కాలనీల్లో శ్రీశైలంగౌడ్ జోరుగా ప్రచారం

కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి వెంకటేశ్వరనగర్, ఇంద్ర సింగ్ నగర్, వాణి నగర్, మహేందర్ నగర్, కాకతీయ నగర్, అంబేద్కర్ నగర్, చెరుకుపల్లి కాలనీలలో కూన శ్రీశైలంగౌడ్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రచారంలో స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ, జనసేన నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





గుర్రం యాదగిరిరెడ్డి సేవలు ఆదర్శనీయం

జగద్గిరిగుట్ట: ప్రజల మనిషి, రామన్నపేట మాజీ శాసనసభ్యుడు కామ్రేడ్ గుర్రం యాదగిరిరెడ్డి సేవలు ఆదర్శనీయమని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్యగౌడ్ అన్నారు. గుర్రం యాదగిరిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం జగద్గిరిగుట్టలోని మాజీ కౌన్సిలర్ వరమ్మ క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలయ్య మాట్లాడుతూ.. చిన్నతనంలోనే తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని దొరల ఆధీనంలో ఉన్న వందలాది ఎకరాల భూమిని పేదోళ్లకు పంపిణీ చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.

◆ నిస్వార్థ సేవకుడిగా మూడుసార్లు రామన్నపేట శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజల కోసం పనిచేసిన యాదగిరిరెడ్డి సేవలు మరువలేవని కొనియాడారు. ఎంతోమంది నిరుపేదలకు ఆదర్శమూర్తిగా నిలిచారన్నారు. నిడంబర జీవితం ప్రజల కోసం ప్రజల మధ్య ఉండి ఉత్తమ కమ్యూనిస్టుగా ఆదర్శంగా జీవితాన్ని గడిచారన్నారు. ఇలాంటి ఆదర్శమూర్తుల చరిత్ర సూర్యచంద్రున్నంత వరకు ఉంటుందన్నారు. మాజీ కౌన్సిల్ కూడా వరమ్మ, రామారావు పంతులు, యాదగిరి, తిరుపతమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ అంతా పారదర్శకం

జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్

సాక్షి, మేడ్చల్ జిల్లా: ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో శాసనసభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్(ఢిల్లీ)తో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవీఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ పలు సూచనలు చేశారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేశామన్నారు. ఓటరు ఫొటో గుర్తింపు కార్డులు(ఎపిక్)లను పోస్టల్ శాఖ ద్వారా నేరుగా ఓటర్లకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం ఈవీఎం బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, టెండర్ బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తయ్యిందని, కమిషనింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు వీలుగా ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందాలు జిల్లాకు చేరుకున్నారని తెలిపారు.

ఓట్ ఫ్రమ్ హోమ్‌కు ఏర్పాట్లు

జిల్లాలో 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యాంగులు మొత్తం 1070 మంది ఓట్ ఫ్రమ్ హోమ్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు అర్హులుగా గుర్తించామన్నారు. వారి ఇళ్ల వద్ద ప్రత్యేక పోలింగ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

కుత్బుల్లాపూర్: ఫీడర్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా కొంపల్లి పరిధిలోని అపర్ణ పామ్ గ్రోవ్, వెంకటేశ్వర కాలనీ, దేవేందర్ కాలనీ, మికాసా స్టెర్లింగ్, అమర్ రోడ్డు ప్రాంతాల్లో గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. జయరాంనగర్, గాయత్రీనగర్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

వికాస్ ఫీడర్ పరిధిలో...

నిజాంపేట్: విద్యుత్ ఫీడర్ లైన్ల నిర్వహణ నేపథ్యంలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని బాచుపల్లి సెక్షన్ ఏఈ శాంతకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ వికాస్ ఫీడర్ పరిధిలోని తెలంగాణ ఇంజినీర్స్ బిల్డింగ్, ఎన్‌జెఆర్ కన్‌స్ట్రక్షన్స్, టెక్నో పోలీస్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఉండదన్నారు.

గండిమైసమ్మలోని గ్లాండ్‌ఫార్మా ఉద్యోగులతో సమావేశమైన కొలన్ హన్మంతరెడ్డి



వెంకటేశ్వరనగర్‌లో జరిగిన ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డి



కాంగ్రెస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం

కుత్బుల్లాపూర్ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డి

నిజాంపేట్: కాంగ్రెస్ పార్టీతోనే బంగారు తెలంగాణ సాధ్యమని.. పేద ప్రజల అభ్యున్నతి కోసమే ఆరు గ్యారంటీలను అమలు చేయనున్నామని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వరనగర్, ఇంద్రసింగ్‌నగర్, వాణినగర్, మహేంద్రనగర్, సుదర్శన్‌రెడ్డినగర్, ప్రతాప్ ఎస్టేట్స్, మాణిక్యనగర్, గణేష్‌నగర్, శ్రీనివాసనగర్ మార్కెట్‌రోడ్డు, సంజీవయ్యనగర్, బాల్‌రెడ్డినగర్, పద్మానగర్‌లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ, రోడ్‌షోలో హన్మంతరెడ్డి మాట్లాడారు.

◆ పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు మోసపోయారని, మరోసారి మరోమారు కేసీఆర్ గారడీ మాటల్లో పడొద్దన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సర్వీసులు, యువతకు ఉద్యోగవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటేసి తనను దీవించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ నాయకులు కేపీ విశాల్‌గౌడ్, చింతల నాగరాజు, ఆనంద్‌రావు, బింగి లక్ష్మీనారాయణ, మాజీ వార్డు సభ్యులు జాకీర్, భాస్కర్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్, ఈశ్వర్, మహిళా కాంగ్రెస్ నాయకులు రంగమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీ కార్మికుల సమస్యలపై ఆరా...

◆ దుండిగల్ మున్సిపల్ గండి మైసమ్మ పరిధిలోని గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ కంపెనీని సందర్శించిన కొలన్ హన్మంత్‌రెడ్డి ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



బాల్‌రెడ్డినగర్‌లో హన్మంతరెడ్డికి పూలతో స్వాగతం పలుకుతున్న మహిళలు



నిజాంపేట్ బాలాజీనగర్ కమిటీ సభ్యులతో సమావేశమైన కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

బాలాజీనగర్ కమిటీ సభ్యులు ఆత్మీయ సమావేశం

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కొలన్ హన్మంతరెడ్డికి మద్దతుగా ర్యాలీలు నిర్వహించారు. బాలాజీనగర్ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి కొలన్ హన్మంత్‌రెడ్డి కుమార్తె మేఘనారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలకంటి లక్ష్మారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, దాసరి మహేష్, ఇంద్ర, మధుసూదన్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

హన్మంతరెడ్డి సతీమణి ప్రచారం..

బాచుపల్లిలోని వివిధ కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డి సతీమణి కొలన్ నీరజ విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ తన భర్త హన్మంతరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు.



బాచుపల్లిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొలన్ నీరజారెడ్డి



టీస్టాల్ నిర్వాహకుడిని ఓటేయాలని కోరుతున్న కొలన్ నీరజారెడ్డి

బాచుపల్లి దేవిహోమ్స్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్, చిత్రంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న వివేకానంద్



హ్యాట్రిక్ సాధిస్తా.. అభివృద్ధి చేస్తా

కుత్బుల్లాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్



సూరారం డివిజన్‌లో ఎమ్మెల్యే వివేకానంద్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

కుత్బుల్లాపూర్: పదేళ్ల పాలనలో పైలంగ ఉన్నాం.. ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు విని ఆగం కావొద్దని స్థానిక ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట గ్రామం, త్రిపుర విల్లాస్, ఇందిరమ్మ కాలనీ, సింహపూరికాలనీ, మల్లంపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

◆ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని, హ్యాట్రిక్ విజయం సాధించి మరింత అభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కృష్ణవేణి, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

◆ సూరారం డివిజన్ కౌసల్యనగర్, మార్కండేయ నగర్, బసవతారక నగర్, నెహ్రూ నగర్, సంజయ్ గాంధీనగర్, హెచ్‌ఎంటి సొసైటీ, షాపూర్ నగర్ మార్కెట్, న్యూ షాపూర్ నగర్, కళావతి నగర్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, సిద్దిఖ్, మధుమోహన్, ఫిరోజ్, ప్రభుదాస్, రామ్ బాటి, మల్లారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



దుండిగల్‌లో రోడ్‌షోలో పాల్గొన్న వివేకానంద్, కౌన్సిలర్లు



బౌరంపేటలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్

రంగారెడ్డినగర్ డివిజన్ ఆదర్శనగర్ ఆడిటోరియంలో..

నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే వివేకానంద్ హాజరయ్యారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బి.విజయశేఖర్ గౌడ్, మంత్రి సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ కె.జయరాం, బి.గోపాల్, ఏర్వ శంకరయ్య,రుద్ర అశోక్, కస్తూరి బాల్ రాజ్ పాల్గొన్నారు.

◆ బాచుపల్లిలోని దేవిహోమ్స్‌లో నిర్వహించిన ప్రచారంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ లు పాల్గొన్నారు.

◆ దుండిగల్ తండా-1,2, చర్చిగాగిల్లాపూర్, సర్వే నెంబరు 214, నాగులూరు, 1, 2, 3, 4, 5, 28 వార్డుల్లో ఎమ్మెల్యే వివేకానంద్ రోడ్‌షో నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, శంకర్‌నాయక్, జోసెఫ్‌రెడ్డి, జక్కుల కృష్ణాయాదవ్, కుంటి అరుణ, బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.



ఆదర్శనగర్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న వివేకానంద్



గాగిల్లాపూర్‌లో వివేకానంద్‌కు స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ నేతలు